విశాలాంధ్ర

శ్రీ పొట్టిశ్రీరాములు

నెల్లూరు జిల్లా

శుక్రవారం 14 నవంబరు, 2025 | 4 పేజీలు

ఉదయగిరి రెవెన్యూ డివిజన్ కోసం ర్యాలీ

విశాలాంధ్ర-ఉదయగిరి: వంద కి.మీ. విస్తీర్ణం గల ఉదయగిరి నియోజకవంలోని 8 మండలాలను కలిపి ఉదయగిరి రెవెన్యూ డివిజను ఏర్పాటు చేయాలని జిల్లా సాధన కమిటీ నిర్వహించింది. స్థానిక బస్టాండ్ సెంటర్లో జరిగిన బహిరంగ సభలో ఈ సందర్భంగా జిల్లా సాధన కమిటీ అధ్యక్షుడు కె. వేణుగోపాల్ మాట్లాడుతూ ఉదయగిరిని ప్రభుత్వం రెవెన్యూ డివిజన్ చేసే వరకు ఉద్యమం చేస్తామ న్నారు అనాదిగా ఉదయగిరి ప్రాంతం ప్రభుత్వ నిర్లక్ష్యానికి గురవుతోందని ఆవేదన వ్యక్తపర్చారు. స్థానిక శాసనసభ్యుడు కాకర్ల సురేష్ ద్వారా ప్రభుత్వానికి నివేదిస్తామని ఉదయగిరి రెవెన్యూ డివిజను సాధించే వరకు పోరాటం కొనసాగిస్తామన్నారు.అంతకు ముందు రంగనాయకుల స్వామి దేవాలయం నుంచి పంచాయతీ బస్టాండు వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం జరిగిన సభలో మాసిలామణి, ఉదయగిరి డెవలప్మెంట్ ఫోరం అధ్యక్షుడు శ్రీరామచంద్రమూర్తి, జిల్లాసాధన కమిటీ నాయకులు దస్తగిరి అహ్మద్, రామిరెడ్డి, ఖాదర్ బాషా, జి శ్రీనివాసులురెడ్డి గాజుల తాజుద్దీన్, భాస్కర్ జాఫర్ మొహిద్దీన్ ఎస్దాని ముర్తుజా తదితరులు పాల్గొన్నారు

ప్రతి రైతుకి అందుబాటులో యూరియా

రైతు సేవా కేంద్రాల ద్వారా పంపిణీ: జిల్లా వ్యవసాయాధికారి సత్యవాణి

విశాలాంధ్ర -నెల్లూరు: రైతు సేవా కేంద్రాల ద్వారా జిల్లాలోని ప్రతి రైతుకి యూరియా అందుబాటులో ఉంచి యూరియా కొరత లేకుండా చూస్తామని ఎస్ పి ఎస్ ఆర్ నెల్లూరు జిల్లా వ్యవసాయ అధికారిని సత్యవాణి తెలిపారు. గురువారం మండల కేంద్రమైన జలదంకి లోని రైతు సేవా కేంద్రంలో మండల వ్యవసాయ అధికారిని వాణి అధ్యక్షతన విఏఏలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విఏఏలు సేవాభావంతో రైతులకు వ్యవసాయ సూచనలు సలహాలు అందజేయాలన్నారు. ఈ క్రాప్ నమోదు, ప్రతి రైతుకు యూరియా కార్డుల పంపిణీ, రైతన్నలకు ఇన్సూరెన్స్ పథకం అమలయ్యే చర్యలు తీసుకోవాల్సిందిగా విఏఏలకు సూచించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఏపీ మార్క్ఫెడ్ డిఎం పవన్ మాట్లాడుతూ విఏఏల పరిధిలో ఎంత యూరియా అవసరం అవుతుందో ప్రణాళిక సిద్ధం చేసుకుని తమకు తెలియజేస్తే, అవసరం మేర సరఫరా చేస్తామన్నారు. యూరియాను విక్రయించి జీరో బ్యాలెన్స్ చూపిస్తేనే తరువాత అవసరమైన యూరియా ఇండెంట్ జనరేట్ అవుతుందని ఈ విషయాన్ని ప్రతి విఏఏ గుర్తించుకో వాలన్నారు. చోడవరం విఏఏ ఏకపక్షంగా వ్యవహరిస్తూ గతం లోఇచ్చిన వారికే 50 నుంచి 100 కట్టలు యూరియా ఇచ్చారని చోడవరం టిడిపి నాయకులు జెడిఎ కి వినతి పత్రం అందజేశారు. స్పందించిన జె డి ఏ విచారించి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. చిన్నక్రాక వి ఏ ఏ తనను ఓ నేత ఆయనకు సంబంధించిన రైతుకు 100 ఏరియా బస్తాలు ఇవ్వాలని చెప్పాడని, వీలు కాదనడంతో అన్నరానీ మాటలు అంటున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఏడిఏలు శేషగిరి, నర్సోజీ, వ్యవసాయాధికారిని శ్రీవాణి, ఏ ఎస్ ఓ వెంకటేశ్వర్లు, జలదంకి మండలం తెలుగుదేశం పార్టీ కన్వీనర్ మునగాల తిరుమలరెడ్డి, సోమశిల ప్రాజెక్టు కమిటీ వైస్ చైర్మన్ పులుగుంట మధుమోహన్ రెడ్డి, చోడవరం నాయకులు జాజల శివరామయ్య,మదన్, రమణారెడ్డి, గట్టుపల్లి నాయకులు దర్గా బాబు, విఏఏ లు పాల్గొన్నారు.

విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలి

రాష్ట్ర ఆహార కమిషన్ సభ్యులు

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు : ప్రభుత్వ సంక్షేమ హాస్టళ్లలో విద్యార్థులకు అందించే ఆహార పదార్థాల నాణ్యత విషయంలో నిర్లక్ష్యంగా ఉంటే కఠినచర్యలు తీసుకుంటామని రాష్ట్ర ఆహార కమిషన్ సభ్యులు బి.కాంతారావు అధికారులను హెచ్చరించారు .రెండు రోజుల పర్యటన నిమిత్తం గురువారం నెల్లూరుకు విచ్చేసిన ఆహార కమిషన్ సభ్యులు కాంతారావు నగరంలోని పౌరసరఫరాల శాఖ స్టాక్ పాయింట్, ఇందిరాగాంధీనగర్ లోని రేషన్ షాపు,దర్గామిట్టలోని ట్రైబల్ వెల్ఫేర్ వసతి గృహాన్ని అధికారులతో కలిసి తనిఖీ చేశారు. ఎంఎల్ఎస్ స్టాక్ పాయింట్ ను తనిఖీ చేసి 1/2 కేజీ చక్కెర ప్యాకెట్లలో గ్రామాల్లో చక్కెర తక్కువగా ఉండడాన్ని గుర్తించారు. హమాలీలతో జీతాల విషయమై మాట్లాడారు. చక్కెర తక్కువగా ఉన్న విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని చెప్పారు. ఇందిరా గాంధీ నగర్ లోని రేషన్ షాప్ ను తనిఖీ చేసి ఈ పోస్ మిషన్ లో సాంకేతిక లోపాలను గుర్తించారు. కార్డు దారులందరికి ప్రభుత్వ నిబంధనల మేరకు బియ్యం, చక్కెర అందించాలని సూచించారు. దర్గా మిట్టలోని ట్రైబల్ వెల్ఫేర్ హాస్టల్ ను తనిఖీ చేశారు. గడువు ముగిసిన సాల్ట్ ప్యాకెట్లను గుర్తించి హాస్టల్ సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థులతో ముఖాముఖిగా మాట్లాడారు. మరుగుదొడ్లకు తలుపులు లేవని, శు భ్రంగా లేక చాలా ఇబ్బందులు పడుతున్నామని విద్యార్థులు ఫుడ్ కమిషన్ సభ్యుల దృష్టికి తీసుకొచ్చారు. కోడిగుడ్ల బరువు కూడా తక్కువగా ఉందని ఆయన గుర్తించారు. ఈ విషయాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని ఆయన చెప్పారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఆహార కమిషన్ సభ్యులుకాంతారావు మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ హాస్టళ్లలో విద్యార్థులకు అందించే ఆహార విషయంలో అశ్రద్ధగాఉన్నా,నాణ్యతా ప్రమాణాలు పాటించక పోయినా ఊరుకునే ప్రసక్తి లేదని హెచ్చరించారు. రుచిగా, శుచిగా పోషక విలువలు గల ఆహారాన్ని అందించాలని సూచించారు. హాస్టల్స్‌కు సరఫరా అయ్యే వస్తువులను ముందుగా సరి చూసుకోవాలని, నిర్దిష్ట ప్రమాణాల మేరకు తూకం, వస్తువు గడువు తేదీ పరిశీలించుకోవాలని సూచించారు. రేషన్ షాపుల్లో గుర్తించిన సాంకేతిక సమస్యను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. పౌర సరఫరాల విషయంలో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అధికారులందరూ సమర్థ వంతంగా పని చేయాలని సూచించారు. తొలుత ఆర్ అండ్ బి అతిథి గృహంలో అధికారులతో ఫుడ్ కమిషన్ సభ్యులు సమావేశం నిర్వహించారు.ఫుడ్ కమిషన్ సభ్యులు వెంటడీఎస్ఓ లీలారాణి, డిఎం అర్జున్ రావు, లీగల్ మెట్రాలజీ డిప్యూటీ కంట్రోలర్ ఐజాక్, బీసీ సంక్షేమ శాఖ అధికారి వెంకట లక్ష్మమ్మ, ఫుడ్ సేఫ్టీ అధికారి నీరజ, ఐసిడి ఎస్ పిడి హేనాసుజన్,సమన్వయ అధికారిసైమన్ బాబుతదితరులు పాల్గొన్నారు.

ఘనంగా కార్యకర్తల ప్రమాణ స్వీకార కార్యక్రమం

విశాలాంధ్ర-ఆత్మకూరు : ముఖ్యమంత్రి తెలుగుదేశ పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు మరియు రాష్ట్ర దేవదాయ ధర్మాదాయ శాఖ మంత్రివర్యులు ఆనం రామనారాయణ రెడ్డి సూచనల మేరకు త్రికోటేశ్వర కళ్యాణ మండపంలో ఘనంగా మండల, క్లస్టర్, యూనిట్, బూత్, వార్డు స్థాయి కమిటీల ప్రమాణస్వీకార కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ పరిశీలికులు జాకీర్ హుస్సేన్ నూతనంగా ఎన్నికైన తెలుగుదేశం పార్టీ కమిటీ సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం కేక్ కట్ చేసి, స్వీట్లు పంపిణి చేశారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఫార్టీ పరిశీలకులు జాకీర్ హుస్సేన్ మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వంలో తరలిపోయిన కంపెనీలను, ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు మరల ఆంధ్రప్రదేశ్ కు తీసుకువచ్చి నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నారని, మన ఇండియాలోనే ఎక్కడ లేనటువంటి గూగుల్ సంస్థను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి లక్ష కోట్ల పెట్టుబడితో తీసుకొచ్చిన ఘనత మన విజనరీ నాయకుడు చంద్రబాబు నాయుడుదేనని ఆయన కొనియాడారు. రాబోవు రోజుల్లో మన ఆంధ్రప్రదేశ్ కు ఎన్నో పెట్టుబడులు తీసుకొస్తు న్నారని అంతేకాక సూపర్ సిక్స్‌లో భాగంగా సంక్షేమ కార్యక్ర మాలను కొనసాగిస్తూ మన రాష్ట్రాన్ని ఎంతో ఉన్నత స్థాయికి తీసుకొచ్చేందుకు అయన ఎంతో కృషి చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ గోపారం వెంకటరమణమ్మ, వైస్ చైర్మన్ షేక్ సర్దార్, ఆత్మకూరు పట్టణ అధ్యక్షులు తుమ్మల చంద్ర రెడ్డి, టౌన్ ప్రధాన కార్యదర్శి తోడేటి వెంకటయ్య, మాజీ మండల ప్రధాన కార్యదర్శి కేతా వేణుగోపాల్ రెడ్డి,టౌన్ కార్య నిర్వాక కార్యదర్శి ఉసిరిపాటి బాలకొండయ్య, కౌన్సిలర్లు కొప్పోలు రమాదేవి, మాదాల శ్రీనివాసులు నాయుడు, షేక్ గౌస్ బాషా, గందల వేణు, క్లస్టర్ ఇంచార్జ్ పొట్టి పోగు సాగర్,యూనిట్ ఇంచార్జ్ తాటిపర్తి పెంచలయ్య , అబ్దుల్ మసూద్, టౌన్ తెలుగు యువత అధ్యక్షులు తోట సందీప్ కుమార్, టౌన్ తెలుగు యువత ప్రధాన కార్యదర్శి దండు ప్రవీణ్, దాసరి బాలకృష్ణ, దాసరి మధు, తెలుగుదేశం పార్టీ అభిమానులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

అధ్వాన్నంగా సచివాలయ వ్యవస్థ

సచివాలయాల్లో కానరాని సిబ్బంది -సమస్యలు ఎదుర్కొంటున్న ప్రజలు

విశాలాంధ్ర -ఉలవపాడు : మండల పరిధిలోని వాళ్ళు సచివాలయాలలో సిబ్బంది పనితీరుపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ముఖ్యంగా మండల కేంద్రానికి దూరంగా ఉన్న వీరేపల్లి, బద్దిపూడి, ఆత్మకూరు వంటి సచివాలయాలలో సిబ్బంది కంటికి కనిపించడం లేదు. ఏ సమస్యకైనా ప్రజలు అక్కడికి వెళ్లి సిబ్బంది కోసం పడిదాపు పడవలసిన పరిస్థితి ఏర్పడుతుంది . ముఖ్యంగా వీఆర్వోలు సచివాలయం మొహం కూడా చూడటం లేదని వీఆర్వోలతో పని ఉంటే మండల కేంద్రానికి వెళ్లి వీఆర్వోల కోసం తిరగవలసి వస్తుందని చిన్నచిన్న ఇన్కమ్ సర్టిఫికేట్లు ,

2లో

రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో ఆదినారాయణ రెడ్డి 94వ జయంతి

విశాలాంధ్ర - దగదర్తి : జిల్లాలో రక్తదాన ఉద్యమానికి స్ఫూర్తిప్రదాత దివంగత కాటంరెడ్డి ఆదినారాయణ రెడ్డి అని కావలి రెడ్ క్రాస్ చైర్మన్ డి రవిప్రకాష్ పేర్కొన్నారు. రెడ్ క్రాస్ భవనంలో కాటంరెడ్డి ఆదినారాయణ రెడ్డి 94వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రవిప్రకాష్ మాట్లాడుతూ రక్తం ఇవ్వాలంటే భయపడే రోజులలో ఆదినారాయణ రెడ్డి 52 సార్లు రక్తదానం చేసారని, చెన్నై నగరంలోని పలు బ్లడ్ బ్యాంకులలో ఆదినారాయణ రెడ్డి ఫోటో ఉండేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు రెడ్ క్రాస్ కాన్సర్ ఆసుపత్రి కోఆర్డినేటర్ కలికి శ్రీహరి రెడ్డి, కావలి రెడ్ క్రాస్ వైస్ చైర్మన్ కె హరినారపరెడ్డి, కార్యదర్శి బియస్ ప్రసాద్, సభ్యులు గాదిరెడ్డి హరనాథ్, మురళీకృష్ణ, సురేంద్ర, రమణయ్య, రెడ్ క్రాస్ సిబ్బంది పాల్గొన్నారు.

నేటి నుంచి గ్రంథాలయ వారోత్సవాలు

విశాలాంధ్ర -మనుబోలు: మనుబోలు శాఖ గ్రంథాలయం లో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను ఈనెల 14 నుంచి నిర్వహిస్తున్నట్లు లైబ్రేరియన్ వాశిలి అరుణ్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా గురువారం ఆయన మాట్లాడుతూ. 14వతేదీన బాలల దినోత్సవం తో గ్రంథాలయ వారోత్సవాల ప్రారంభమ వుతాయ న్నారు. 15వతేదీన అన్నీవర్గాలకు సంబంధించిన పుస్తకములు ప్రదర్శన నిర్వహిస్తున్నా రన్నారు. 16 వతేదీన వివిధ ముఖ్యమైన అంశాలపై ప్రముఖ వ్యక్తుల గురించి ప్రసంగాలు ఉంటాయన్నారు. 17 వ తేదీన ప్రముఖ వ్యక్తులను ఎంపిక చేసుకొని వారికి సంబంధించిన అంశాలపై సెమినార్లు ఏర్పాటు చేస్తామన్నారు. 18 వతేదీన పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు వివిధ పోటీలు నిర్వహిస్తామన్నారు. 19 వతేదీ న మహిళా దినోత్సవం, ప్రాముఖ్యమైన మహిళలకు సంబందించిన అంశాలపై పోటీలు నిర్వహిస్తామని వివరించారు. 20 వతేదీన అక్షరాస్యతా దినోత్సవం నిర్వహిస్తామని అదే రోజు 58 వ జాతీయ గ్రంథాలయ ముగింపు వేడుకలు జరుపుతామని పేర్కొన్నారు. గ్రంథాలయ వారోత్సవాల్లో అందరూ పాఠకులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

హెల్మెట్ వాడకం పై అవగాహన

విశాలాంధ్ర - కావలి : పట్టణంలోని మద్దూరు పాడు క్రాస్ రోడ్డు వద్ద హెల్మెట్ వాడకంపై కావలి రూరల్ పోలీసులు వాహనదారులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా రూరల్ సిఐ రాజేశ్వరరావు మాట్లాడుతూ హెల్మెట్ వాడకం వలన ప్రమాదం జరిగినప్పుడు ప్రాణాపాయ స్థితి నుంచి తప్పించుకోవచ్చని తెలిపారు. ద్విచక్ర వాహన ప్రమాదాల్లో ఎక్కువగా తలకు దెబ్బ తగలడం వల్ల వాహనదారులు మృతి చెందుతు న్నారని తెలిపారు. హెల్మెట్ వాడి ప్రాణాలను రక్షించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు , బాజి బాబు, బాలకృష్ణ, సిబ్బంది పాల్గొన్నారు..

ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు పంపిణీ

విశాలాంధ్ర - దగదర్తి : వివిధ వ్యాధులపై చికిత్స పొంది ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న కావలి నియోజకవర్గం లోని 717 మందికి ఇప్పటి వరకు రూ. 6,30,97,646 ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు పంపిణీ చేశామని కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి చెప్పారు. గురువారం కావలి టిడిపి కార్యాలయంలో 21 మంది లబ్ధిదారులకు రూ.13,48, 805 చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటి వరకు మొత్తం 1075 అప్లికేషన్లు వచ్చాయని వాటిలో 717 మందికి ఇంతవరకు లబ్ది చేకూర్చడం జరిగిందని తెలిపారు. మిగిలిన వారికి కూడా త్వరలోనే అందజేస్తామని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

దోమల పట్ల అప్రమత్తంగా ఉండాలి

విశాలాంధ్ర - పొదలకూరు: దోమ పుట్టకూడదు - దోమ కుట్టకూడదు..అనే సంకల్పంతో ప్రజలందరూ అప్రమత్తత తో ఉండాలని వైద్యాధికారి డాక్టర్ కిరణ్ రిషిత కోరారు.పొదలకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ కిరణ్మయిపర్యవేక్షణలో గురువారం పొదలకూరు ఒకటవ సచివాలయం పరిధి లో పంచాయితీ సిబ్బంది సహకారంతో ఎమ్మార్వో కాలనీ, నరసా రెడ్డి కాలనీ, కాకాణి రమణారెడ్డి కాలనీ, టైలర్స్ కాలనీ, శివాలయం వీధుల్లో నీరు నిల్వ ఉన్న కాలువలు ప్రదేశాల్లో యాంటీ లార్వా ఆబెట్ ద్రావణాన్ని పిచికారి జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలందరూ ప్రతి శుక్రవారం ఫ్రైడే డ్రై డే కార్యక్రమాన్ని ప్రతి ఇంటిలో ప్రతి వీధిలో ప్రతి కాలనీలో అమలు చేయాలన్నారు. కార్యక్రమం చేస్తే దోమల నివారణచేయొచ్చని చెప్పారు .ఈ కార్యక్రమంలో ఆరోగ్య సహాయకులు యం. రాధా కుమారి, మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్ సుమాంజలి,ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

అవినీతి ఘనుడు బుర్రా మధుసూదన్

మీడియా సమావేశంలో వైసిపి నేతలపై నిప్పులు చెరిగిన తెలుగుదేశం నాయకులు

విశాలాంధ్ర-కందుకూరు : కనిగిరి నియోజకవర్గంలో అవినీతిలో నిండా మునిగి తేలిన బుర్రా మధుసూదన్ యాదవ్, కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరావు పై ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే సహించేది లేదని తెలుగుదేశం పార్టీ నాయకులు హెచ్చరించారు. అవినీతి రహిత పరిపాలన చేస్తున్న ఎమ్మెల్యే పట్ల మరోసారి ఆధారాలు లేని ఆరోపణలు చేస్తే తగిన రీతిలో బుద్ధి చెబుతామని అన్నారు. స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గురువారం మీడియా సమావేశం నిర్వహించారు. గుడ్లూరు మండల పార్టీ అధ్యక్షుడు జనిగర్ల నాగరాజు మాట్లాడుతూ బుర్రా మధుసూదన్ అవినీతి గురించి కనిగిరి ప్రజలు ఇప్పటికీ కథలు కథలుగా చెప్పుకుంటున్నారని ఎద్దేవా చేశారు. నిజంగా అక్కడ ఆయనకు మంచి పేరు ఉంటే, 2024 ఎన్నికల్లో కూడా టికెట్ ఇచ్చి ఉండేవారని అన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక కందుకూరులో జరుగుతున్న పాలన పట్ల ప్రజలంతా సంతోషంగా ఉన్నారని, ఇంటూరి నాగేశ్వరావు అభివృద్ధి విధానాలను మెచ్చుకుంటున్నారని చెప్పారు. కందుకూరు నియోజకవర్గంలో అభివృద్ధిపై బహిరంగ చర్చకు తాము సిద్ధంగా ఉన్నామని సవాల్ విసిరారు. గత వైసీపీ ప్రభుత్వంలో ఇసుక, గ్రావెల్ ను ఇష్టం వచ్చినట్లు తవ్వి తరలించుకు పోయింది వైసీపీ నేతలేనని స్పష్టం చేశారు. వైసీపీకి చెందిన మాజీ ఏఎంసీ చైర్మన్ విచ్చలవిడిగా ఇసుకను అమ్ముకున్నారని విమర్శిం చారు. ఆ విషయాన్ని వైసిపి ఎమ్మెల్సీ అయిన తుమాటి మాధవరావు స్వయంగా సోషల్ మీడియా గ్రూపుల్లో ఆధారాలతో సహా పెట్టిన సంగతి మరిచిపోవద్దన్నారు. గంజాయి సప్లై చేసే బ్యాచ్ అంతా మీ వైపే ఉన్నారని, రఫీ మంచితనం గురించి నియోజకవర్గ మొత్తం తెలుసునని, మీరు మంచి వ్యక్తి అని చెప్పే రఫీ బిఎస్ఎన్ఎల్ కాంప్లెక్స్ విషయంలో ఆనాటి మున్సిపల్ కమిషనర్ ను నీ అంతు చూస్తాను ఎలా ఆపుతావో చూస్తామని బెదిరించిన మాట వాస్తవం కాదా అని బుర్రా మధుసూదన్ యాదవ్ ను ప్రశ్నించారు. వైసిపి ప్రభుత్వ హయాంలోనే అక్రమ నిర్మాణం జరిగిందని, అప్పుడే తమ నాయకుడు ఇంటూరి నాగేశ్వరరావు పదేపదే దానిపై మున్సిపల్ అధికారులు ఫిర్యాదు చేశారని గుర్తు చేశారు. అయినప్పటికీ మున్సిపల్ అధికారులు పట్టించుకోలేదని చెప్పారు. ఇప్పటికి కూడా మున్సిపల్ అనుమతులు లేవని, కాబట్టే కోర్టు సహాయంతో కాంప్లెక్స్ సీజ్ చేశారని చెప్పారు. అందులో షాపులు నిర్వహించుకునే పదిమంది వద్ద ఒక్కొక్కరి నుంచి 4:30 లక్షల రూపాయలు రఫీ అక్రమంగా వసూలు చేశాడని తెలిపారు. షాపుల వారికి నిజంగా న్యాయం చేయాలని మధుసూదన్ యాదవ్ అనుకుంటే, ముందుగా రఫీ దండుకున్న ఆ డబ్బులను షాపుల వారికి తిరిగి ఇప్పించాలన్నారు. నష్టపోయిన షాపుల వారికి న్యాయం చేసే పనిలో తమ ఎమ్మెల్యే ఉన్నారని షేక్ రఫీ తెలిపారు. నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు కల్లూరి శైలజ మాట్లాడుతూ నిన్నటి ప్రెస్ మీట్ లో బుర్ర మధుసూదన్ యాదవ్ మాట్లాడుతూ మహిళలు ఉచిత బస్సు పథకం వల్ల ఊరికే పని లేకుండా తిరుగుతున్నారని మహిళలను అవమానించే రీతిలో మాట్లాడారని, ఆ మాటలను వెంటనే వెనక్కి తీసుకోవాలని, మహిళలకు వెంటనే క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కందుకూరు మండల పార్టీ అధ్యక్షులు బుస్సారెడ్డి కృష్ణారెడ్డి, లింగసముద్రం మండల పార్టీ అధ్యక్షులు పూరిమెట్ల గురునాథం, వలేటివారిపాలెం మండల అధ్యక్షులు మాదాల లక్ష్మీనరసింహం, రాష్ట్ర విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ చిలకపాటి మధుబాబు, పార్టీ నాయకులు చదలవాడ కొండయ్య, షేక్ సలాం, ముచ్చు శ్రీనివాసరావు, చిత్తూరి మల్లికార్జున, పులి నాగరాజు, షేక్ రూబీ, శ్యామ్ పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి కి మతి భ్రమించినట్లుంది

- కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి

విశాలాంధ్ర- దగదర్తి: మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి కి మతి భ్రమించినట్లుందని కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి అన్నారు. గురువారం కావలి టిడిపి కార్యాలయంలో జరిగిన విలేఖరుల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి పై ఆయన విరుచుకుపడ్డారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతాప్ రెడ్డి నియోజకవర్గం లో లేనప్పుడు కావలి ప్రశాంతంగా ఉంటుందని, ఆయన వచ్చినప్పుడే ఉద్రిక్త పరిస్థితులు తలెత్తుతు న్నాయని అన్నారు. కావలికి కాపు కాయడానికి ఎమ్మెల్యే గా నేనున్నా నని, ప్రస్తుతం నీ అవసరం లేదని తెలిపారు. గంజాయి బ్యాచ్ ను పక్కన పెట్టుకొని తిరుగుతూ కావలి ప్రజలకు ఎలాంటి సంకేతాలు ఇవ్వాలనుకుంటున్నావని ప్రశ్నించారు. కావలి రూరల్ మండలం చెన్నాయపాలెంలో ఎలాంటి పరిశ్రమలకు ఇప్పుడు భూసేకరణ జరగలేదని, ఎలాంటి పరిశ్రమలు నిర్మాణం కాలేదని, అలాంటప్పుడు పరిహారం, ఉద్యోగాలు గురించి నువ్వు మాట్లాడటం హాస్యాస్పదం అన్నారు. రాత్రిపూట వచ్చే కలలను నిజాలు అనుకోవద్దన్నారు. మీ తీరు చూస్తే ఆరోగ్యం సరిగా లేనట్టుందని, వైజాగ్ వెళ్లి వస్తే బాగుంటుందంటూ ఎమ్మెల్యే వ్యంగ్యంగా ఎద్దేవా చేశారు.

భారీ వాహనాలకు పగటిపూట ప్రవేశం లేదు

విశాలాంధ్ర-కందుకూరు : కందుకూరు పట్టణ ప్రజలకు పట్టణ పోలీస్ వారు తెలియజేయడం ఏమనగా కందుకూరు పట్టణం లోని పామూరు బస్ స్టాండ్ నుండి గుడ్లూరు జంక్షన్ వరకు వన్ వే కొరకు రోడ్డు డివైడింగ్ పనులు మొదలైన కారణంగా పనులకు ఆటంకం కలగకుండా ఉండేందుకు సదరు ప్రాంతంలోనికి పెద్ద వాహనాలను ఉదయం 08.00 గంటల నుండి రాత్రి 08.00 గంటల వరకు నిషేధించ డమైనది. అలాగే పామూరు బస్టాండ్ నుండి గుడ్లూరు రోడ్డు జంక్షన్ వరకు రోడ్డుకు ఇరువైపులా ఉన్న షాపుల వారు తమ షాపుల ముందు పార్కింగ్ చేయు వాహనాలను క్రమబద్ధంగా ట్రాఫిక్ కి అంతరాయం కలగకుండా ఏర్పాట్లు చేసుకో వలసిందిగా తెలపడం అయినది. అలాగే రోడ్డు పనులు జరిగినంత కాలం తోపుడు బండ్ల వారు ఆ రోడ్డులో పెట్టకుండా సహకరించ వలసిందిగా కోరడమైనది. కావున ప్రజలందరూ కందుకూరు పట్టణం నందు ట్రాఫిక్ కు అంతరాయం లేకుండా సహకరించాలని సర్కిల్ ఇన్స్పెక్టర్ అన్వర్ భాష పట్టణ ప్రజలను కోరడమైనది.

అధ్వాన్నంగా సచివాలయ వ్యవస్థ

(మొదటి పేజీ తరువాయి) మరియు ఓబీసీ సర్టిఫికేట్ వంటివి పొందాలి అంటే నెలల పర్యంత్రం వేచి ఉండాల్సి వస్తుందని పాఠశాలలు మరియు కళాశాలలో చదువుకునే విద్యార్థులకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్న పరిస్థితుల్లో తల్లిదండ్రుల ఆందోళన చెందుతున్నారు. ఇదిలా ఉంటే సచివాలయంలో కనీసం సిబ్బంది అందుబాటులో ఉండటం లేదని ప్రజలందరూ తీవ్ర అభ్యంతరం తెలుపుతున్నారు . మూమెంట్ రిజిస్టర్లో సైతం ఎలాంటి నమోదు చేయకుండా ఇష్టారీతిన తిరుగుతున్నారని వీరిని కట్టడం చేయవలసిన అధికారులు సైతం నిమ్మకు నిరత్తినట్లు వ్యవహరించడంతో వీరి ఆగడాలకు అడ్డుకట్ట వేసేవారు లేకపోతున్నారని ముఖ్యంగా మండలంలో అడ్మినిస్ట్రేషన్ దెబ్బతినిందని పలువురు వాపోతున్నారు . ఇకనైనా జిల్లా అధికారులు దొరికిన కలిగించుకొని మండలములో సచివాలయ వ్యవస్థను గాడిలో పెట్టకపోతే ప్రజలలో తీవ్రమైన ఆందో ళన నెలకొనే ప్రమాదం లేకపోలేదు పలువురు విమర్శిస్తున్నారు .

టిడిపి గ్రామస్థాయి ప్రమాణ స్వీకార కార్యక్రమం

విశాలాంధ్ర -మర్రిపాడు: మర్రిపాడు మండల కేంద్రంలోని జీకె రెస్టారెంట్స్ లోమండల తెలుగు దేశం పార్టీ గ్రామస్థాయి కమిటీ సమావేశాన్ని ఆత్మకూరు మార్కెట్ కమిటీ చైర్మన్ అరికట్ల జనార్ధన్ నాయుడు అధ్యక్షతన,మండల కన్వీనర్ దేవరాల గంగాధర్ యాదవ్ ఆధ్వర్యంలో గురువారం జరిగింది. ముందుగా స్వర్గీయ ఎన్టీఆర్ విగ్రహానికి పార్టీ కార్యకర్తలుతో కలిసి పుష్పాంజలి ఘటించారు. అనంతరం నూతనంగా బాధ్యతలు స్వీకరిస్తున్న మండల స్థాయి, యూనిట్,క్లస్టర్, బూత్ కన్వీనర్లకు ఆత్మకూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ జనార్ధన్ నాయుడు, టిడిపి కన్వీనర్ గంగాధర్ శుభాకాంక్షలు తెలిపారు.అదేవిధంగా నూతనంగా బాధ్యతలు స్వీకరిస్తున్న నాయకులు తెలుగుదేశం పార్టీని గ్రామస్థాయి నుండి బలోపేతం చేసి ముందుకు తీసుకువెళ్లడంలో కీలక పాత్ర పోషించాలన్నారు.రాష్ట్ర భవిష్యత్తు కోసం కష్టపడుతున్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మనకు నిత్య స్ఫూర్తి అని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు దేశం పార్టీ మండల, క్లస్టర్ స్థాయి, యూనిట్ ఇంచార్జ్ లు, గ్రామస్థాయి, బూత్ స్థాయి లో ఎంపికైన సభ్యులచే ప్రమాణస్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల ప్రధాన కార్యదర్శి నారా యణ రెడ్డి,సొసైటీ అధ్యక్షులు చిన్నారెడ్డి, సుబ్బారెడ్డి, శాఖమూరి నారా యణ,గాలిబోయిన లక్ష్మీ నరసయ్య కొనంకి శ్రీనివాసులు నాయుడు, మధుసూదన్ రెడ్డి, గంగినేని శ్రీనివాసులు నాయుడు, పుట్టం శ్రీనివాసులు రెడ్డి, మాలపాటి వెంకటేశ్వర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా ముందస్తు బాలల దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర - పొదలకూరు పొదలకూరు పట్టణంలోని మాపిల్ రిడ్జ్ ఇంటర్నేష నల్ ప్రీ స్కూల్‌లో గురువారం ముంద స్తుగా బాలల దినోత్సవ వేడుక లను ఘనంగా నిర్వహిం చారు. విద్యార్థులకు వివిధ ఆటల పోటీ లను నిర్వహించి, విజేతలకు బహుమ తులను, ప్రశంసాపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ఎండి పి. మురళి రెడ్డి, హెడ్మాస్టర్ నర్గీష్ జహాన్ లు మాట్లాడుతూ విద్యార్థులకు బాలల దినోత్సవ ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల పిఈటి వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అయ్యప్ప స్వామి ఆలయ భూముల వేలం

విశాలాంధ్ర-విడవలూరు: మండల పరిధిలోని పువ్వగొట్ట గ్రామంలో అయ్యప్ప స్వామి ఆలయ భూముల పాటలు జరిగింది 11 ఎకరాల 48 భూదేవి విడవలూరి గ్రామానికి చెందిన కాళహస్తి మల్లికార్జున 5 వేలకు పాడారు గతంలో ఈ భూమిని 1 70 వేలకు పాడగా ఈ సంవత్సరం 3 5 వేలకు దక్కించుకున్నారు. ఈ వేలం పాటలో కోవూరు దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ నాగవల్లేశ్వరరావు ఆలయ ఈవో మోహన్ కుమార్ ,కోవూరు మాజీ ఏఎంసి చైర్మన్ పూల అచ్యుత రెడ్డి, విడవలూరు సొసైటీ అధ్యక్షులు కొల్లూరు రెడ్డి, చౌక చర్ల సర్పంచ్ వినోద్, మాజీ సర్పంచ్ సమాధి శ్రీనివాసులు, మాజీ ఎంపీటీసీ సభ్యులు మురళి రెడ్డి, ఆలయ మాజీ చైర్మన్ వెంకయ్య పాటదారులు తదితరులు పాల్గొన్నారు.

వీరి చలపతిరావుని కలిసిన పటాన్ రసూల్

విశాలాంధ్ర-బుచ్చిరెడ్డిపాలెం: బుచ్చిరెడ్డిపాలెం మండలం మైనార్టీ నాయకుడు పఠాన్ రసూల్ ఆధ్వర్యంలోనెల్లూరు జిల్లా మాజీ డీసీఎంఎస్ చైర్మన్ జిల్లా అధికార ప్రతినిధి వీరి చలపతి రావుని మరద్యపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఉదయ భాస్కర్, మైనార్టీ నాయకులు ఎస్.కె జావిద్ ,ఎస్.కెషహీద్,అనిల్, పఠాన్ వాహీద్ ,పఠాన్ దావూద్ , షేక్ కరీముల్లా, జి. చంటి, షేక్ నవాయి,షేక్ షమీల్ పాల్గొన్నారు.

పార్లపల్లిలో భక్తిశ్రద్ధలతో విగ్రహాల ప్రతిష్ట

విశాలాంధ్ర - పొదల కూరు:పొదలకూరు మండలం పార్లపల్లి గ్రామంలో గురు వారం పోలేరమ్మ, పోతురాజు, గంగమ్మ ల విగ్రహాలను భక్తిశ్రద్ధల తో ప్రతిష్టించారు. ఈ గ్రామంలోని రామాలయం పక్కన దాతల సహకారంతో నిర్మించిన ఆలయంలో ఈ విగ్రహాలను ప్రతిష్టించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రతిష్టాపనకు ముందు విగ్రహా లకు ప్రత్యేక అభిషేకాలను జరిపారు. అలాగే హెూమాలను నిర్వహించారు. అర్చకులు వాకాణి శ్రీనివాసాచార్యులు, గోపాలకృష్ణమాచార్యులు, సంతోష్ కుమార్ ఆచార్యులు ప్రతిష్టాపన కార్యక్రమాలను జరిపించారు. ఈ కార్యక్రమాలను కాకులూరు శ్రీనివాసులు, షేక్ ఖాదర్ బాషా, గాలి హరిబాబులు పర్యవేక్షించారు. ఈ వేడుకల్లో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవార్లను, స్వామివారిని దర్శించుకుని పూజలు జరిపారు.

షిరిడి సాయిబాబాకు ప్రత్యేక అభిషేకాలు

విశాలాంధ్ర:- మనుబోలు : మనుబోలు గ్రామం లోని శ్రీ షిరిడి సాయి బాబా మందిరంలో గురువారం సంద ర్భంగా ప్రత్యేక అభిషే కాలు పూజలు నిర్వహించారు. మధ్యా హ్నం అన్న ప్రసాద సమర్పణ కార్యక్రమం చేశారు. అర్చకులు శశి కుమార్ శర్మ పూజలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. కార్యక్రమాలకు మనుబోలు గ్రామానికి చెందిన పొట్టి నాగేంద్ర గుప్త, అనురాధ దంపతుల వివాహ వార్షికోత్సవం సందర్భంగా ఉభయ దాతలుగా వ్యవహరించారు. ఈ పూజలలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

సమయపాలన పాటించని సచివాలయం సిబ్బందిపై చర్యలు: ఎంపిడిఓ

విశాలాంధ్ర- వలేటివారిపాలెం: సమయపాలన పాటించని సచివాలయం సిబ్బంది పై కఠిన చర్యలు తప్పవని ఎంపిడిఓ వై.శంకరరావు సిబ్బందిని హెచ్చరించారు. గురువారం వలేటివారి పాలెం మండలం లోని బడేవారిపాలెం, నూకవరం, నేకునాంపురం, పోకూరు, కొండసముద్రం మరియు సమీర్ పాలెం సచివాలయంను ఎంపిడిఓ వై. శంకరరావు, డిప్యూటీ ఎంపీడీఓ నారాయణ రావు ఆకస్మికంగా తనిఖీ చేసి సిబ్బంది హాజరు పట్టికను పలు రిజిస్టర్ లను పరిశీలించారు. విలేజ్ సర్వేయర్లు మరియు వి ఆర్ ఓ లు రిజిస్టర్ నందు సంతకం చేయలేదు దీనిపై విచారించగా శాఖవరం రీ సర్వే కి వెళ్లినట్లు తెలిపారు. కాని రీ సర్వేలో పాల్గొనలేదు. హాజరు కాని సచివాలయం సిబ్బంది వివరాలు ఉన్నతాధికారులకు తెలియజేసినట్లు ఎంపిడిఓ శంకరరావు తెలిపారు అదేవిధంగా నూకవరం వి ఆర్ ఓ మరియు ఎనర్జీ అసిస్టెంట్, మరియు సమీర్ పాలెం వి ఆర్ ఓ విధులకు హాజరు కాలేదని తెలిపారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ వై. శంకరరావు మాట్లాడుతూ సచివాలయం సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండి సేవచేయాలే తప్ప నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా సచివాలయంలో అందాల్చిన సేవలను మరింత విస్తృతం చేయాల్చిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. ప్రభుత్వం నుంచి వచ్చే సంక్షేమ పథకాలను ప్రజలకు అందేలా చూడాలని అన్నారు. సచివాలయం సిబ్బంది ప్రజలపట్ల బాధ్యతాయుతంగా వ్యవహారించాలని అన్నారు .ప్రజలకు సచివాలయం ద్వారా అందే సేవలలో ఎటువంటి జాప్యానికి తావులేకుండా చూడాలని ప్రజలకు సేవచేయాలని అన్నారు. సర్వేలు మొత్తం వెంటనే పూర్తి చేయాలని సిబ్బంది ని ఆదేశించారు. ఈ కార్యక్రమంలోడిప్యూటీ ఎంపిడిఓ నారాయణరావు, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నేటి నుండి గ్రంథాలయ వారోత్సవాలు

విశాలాంధ్ర-విడవలూరు: నేటి నుండి విడవలూరులో గ్రంథా లయ వారోత్సవాలు జరుగుతాయని గ్రంథాలయ అధికారి నిరూప గురువారం విడవలూరులో తెలిపారు బాలల దినోత్సవం సంద ర్భంగా వారోత్సవాలలో ప్రారంభిస్తామన్నారు 15 పుస్తక ప్రదర్శన పదహారుల పేద అంశాలపై ప్రముఖ వ్యక్తులకు సంబంధించిన పాఠశాల విద్యార్థులకు వివిధ పోటీలు 19 మహిళా దినోత్సవ 20ల అక్షరాస్యత దినోత్సవం బట్టి కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు ఆవే వివరించారు ఈ నెల 20వ తేదీ వరకు జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహిస్తామని నిరూప తెలిపారు

గుండెపోటుతో పూజారి మృతి



విశాలాంధ్ర - పొదలకూరు: పొదలకూరు పట్టణంలోని రామ మందిరం వీధిలో నివాసముండే వ్యాకరణం వెంకట సుబ్బారావు గురువారం తెల్లవారుజామున 6 గంటల సమయంలో గుండె పోటుకు గురై మృతిచెందారు. గుండెల్లో నొప్పి రావడంతో హుటాహుటిన నెల్లూరులోని ప్రయివేటు వైద్యశాలకు తరలించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. ఈయన గతంలో శ్రీవాసవి కన్యకాపం మేశ్వరి అమ్మవారి దేవస్థానంకు పుజారిగా ఉన్నారు.

చేనేతలకు పరిహారం ఎందుకు ఇవ్వరు...?

విశాలాంధ్ర - పొదలకూరు: బిజెపి పోరాడి ఏర్పాటు చేస్తున్న చేనేత కాలనీ లోనె వివక్ష కనబడుతుంది. చేనేతలకు తుఫాన్ సాయం పంపిణీలో వివక్షత కొనసాగుతుందని, బిజెపి నేత మిడతల రమేష్ నెల్లూరు డిఆర్ఓ కు గురువారం విజ్ఞప్తి చేశారు. పొదలకూరులో 27 సంవత్సరాల క్రితం బిజెపి ఆమరణ దీక్షతో చేనేత కాలనీ ఏర్పడింది. 110 కుటుంబాలు ఉండగా 40 కుటుంబాలు మగ్గం మీద ఆధారపడి జీవిస్తున్నాయి. జిల్లాలో 3800 కుటుంబాలు ఉండగా 800 కుటుంబాలకు మాత్రమే తుఫాన్ సహాయం అందించారు. జిల్లాలో అన్ని మండలాలలో చేనేతలు తమ గొంతుకను వినిపిస్తుం డడంతో రెండవ జాబితా తయారు చేస్తున్నారు. ఈ జాబితాలో కూడా పొదలకూరు చేనేత కాలనీ ని చేనేత జ్యువలరీ శాఖ అధికారులు నిర్లక్ష్యం చేయడం తగదని రమేష్ డిఆర్ఓకు వివరిం చారు. ఈ కార్యక్రమంలో బుధవరపు బాలాజీ, చింత గింజల సుబ్ర హ్మణ్యం. నరాల సుబ్బారెడ్డి, సోమ గోపాల్ నారాయణ యాదవ్, నాగేంద్ర సింగ్ , నారాయణరావు తదితరులు పాల్గొన్నారు.

చేరెడ్డికి ఎమ్మెల్యే సోమిరెడ్డి ఘన నివాళులు

విశాలాంధ్ర:-మనుబోలు : మాజీ ఎంపీపీ చే రెడ్డి పట్టాభి రామిరెడ్డి సోదరుడు కోదండరామిరెడ్డి గురువారం స్వర్గస్తులైన విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే సోమిరెడ్డి మనుబోలు లోని ఆయన నివాసంలో మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కోదండయ్య మృతి పార్టీకి తీరని లోటు అన్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తున్నాం అన్నారు. ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి తోపాటు ఏఎంసీ చైర్మన్ గాలి రామకృష్ణారెడ్డి మండల పార్టీ అధ్యక్షులు పొన్నూరు రామకృష్ణయ్య,వెడిచర్ల వెంకటరమణారెడ్డి, హనుమంతు నాయుడు, ముంగర రవీంద్రరెడ్డి మండల నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

ఆలయ అభివృద్ధికి విరాళం

విశాలాంధ్ర - మనుబోలు: మనుబోలు గ్రామంలోని శ్రీ షిరిడి సాయిబాబా మందిరంలో ప్రతి గురువారం నిర్వహించే అన్న ప్రసాద సమర్పణ కార్యక్రమానికి అవసరమైన మండపం నిర్మాణదశలో ఉన్నది. మందిరం అభివృద్ధి కార్యక్రమాల కొరకు బడుగు శ్రీనివాసులు గౌడ్, సుప్రజ దంపతులు పదివేల రూపాయల ఆర్థిక సహకారం అందించారు. వీరి వితరణ పట్ల శ్రీ షిరిడి సాయిబాబా మందిరం కమిటీ సభ్యులు ధన్యవాదాలు తెలియజేశారు.

నూతన వధూవరులు ఆశీర్వదించిన ఇంటూరి

విశాలాంధ్ర-కందుకూరు : కందు కూరు సబ్ కలెక్టర్ దామెర హిమ వంశీ, సంధ్య వివాహ కార్యక్ర మం ఈ రోజు ఉదయం నల్గొండ లోని జీఎం ఫంక్షన్ హాల్ నందు జరగగా కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు పాల్గొని నూతన వధూవరులు ఆశీర్వదించడం జరిగింది .

బట్టలు పంపిణీ

విశాలాంధ్ర-కందుకూరు : పేదవారి సహయార్థం నిర్వహి స్తున్న ఎన్నో కార్యక్రమాల్లో కందుకూరు పట్టణంలో ఈ రోజు ప్రతి ఇంటిలో బట్టలు పాతవి కొత్తవి వారికి సరిపోనివి, ఉపయోగపడనివి సేకరించి ఐ.ఎఫ్.సి ఫౌండేషన్ వారికి అందించడం జరిగింది. సంస్థ నిర్వాహకులు అందరూ కలిసి ఆ బట్టలని ఊరి బయట గుడిసెలలో నివాసం ఉండే వృద్ధులకు, పిల్లలకు బట్టల అవసరం ఉందో తెలుసుకొని వారికి అందించడం జరిగింది. ఈ కార్యక్రమానికి మేము సైతం అంటూ సహకారం అందించిన ప్రతి ఒక్కరికి సంస్థ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ సాజిద్, సెక్రటరీ షంషేర్, ట్రజరర్ హఫీజ్, ఇంచార్జ్ అయూబ్ ఖాన్ పఠాన్, ష షూద్దీన్,యండి అష్వాక్ పాల్గొన్నారు.

విబిఆర్‌ని కలిసిన ప్రభుత్వ ఉద్యోగుల సంఘం నేతలు

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు: గవర్నమెంట్ ఎంప్లాయిస్ అసోసియేషన్ నెల్లూరు జిల్లా శాఖ నేతలు బుధవారం వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా విజయ భాస్కర్ రెడ్డికి ఆత్మీయ సత్కారం చేశారు. అసోసియేషన్ జిల్లా బాధ్యులు విజయ భాస్కర్ రెడ్డితోసమావేశం అయ్యారు. అసోసియేషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న కార్యక్రమాలను, ఎదుర్కొంటున్న పలు సమస్యలను నేతలు ఆయన దృష్టికి తీసుకొచ్చారు. సానుకూలంగా స్పందించిన వేమిరెడ్డి ఆ సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని భరోసా ఇచ్చారు. ఈ సమావేశంలో అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు బసిరెడ్డి సుధాకర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి రాంప్రసాద్, కోశాధికారి డి సురేష్ ఉపాధ్యక్షులు దినేష్ రెడ్డి నెల్లూరు సిటీ అధ్యక్షులు కిరణ్ కుమార్, రూరల్ అధ్యక్షులు శ్రీనివాసులు, రూరల్ కోశాధికారి సురేష్, సిటీ ఉపాధ్యక్షులు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

డిసెంబర్4న ఛలో విజయవాడ

-సీమాంధ్ర ఎమ్మార్పీఎస్

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు : మూడు దశాబ్దాల మాదిగ మహోత్సవ విజయోత్సవ సభను డిసెంబర్ 4న జింఖానా గ్రౌండ్లో నిర్వహిస్తున్నామని ఈ సభకు నెల్లూరు జిల్లా నుంచి పెద్ద ఎత్తున మాదిగలు తరలిరావాలని సీమాంధ్ర ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పందిటి సుబ్బయ్య మాదిగ పిలుపునిచ్చారు. నెల్లూరు నగరంలోని డాక్టర్ జగ్జీవన్ రామ్ భవన్ లో గురువారం మీడియా సమావేశంలో మాట్లా డుతూ ఎస్సి రిజర్వేషన్ వర్గీకరణ పై 2024 ఆగస్టు ఒకటిన సుప్రీంకోర్టు చారిత్రాత్మకమైన తీర్పునిచ్చిందన్నారు. విజయోత్సవ సభకు ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబుతో పాటుతెలంగాణముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వివిధ మంత్రులు హాజరవుతారని పేర్కొన్నారు. టిడిపి ప్రభుత్వం నెల్లూరు జిల్లాలో మాదిగలకు తగిన రాజకీయ ప్రాధాన్యత కల్పించి నామినేటెడ్ పదవులు ఎమ్మెల్యే ఎంపీ స్థానాలు కేటాయించాలని కోరారు. మాదిగలకు అన్యాయం జరిగితే టిడిపికి కూడా తగిన గుణపాఠం నేర్పుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కుడుముల సుబ్బారావు, ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు పల్లాల శ్రీనివాసులు, కువ్వారపు నాగేశ్వరరావు, సాల్మాన్, తాటిపర్తి బాబు, కన్యకేశ్వరరావు, రియాజ్, నాగార్జున, తోట నాగరాజు, తుమ్మూరు నారాయణమ్మ, పల్లాల కార్తీక్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

నూతన వదూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్సీ తూమాటి

విశాలాంధ్ర -వలేటివారిపాలెం: వలేటివారిపాలెం మండలంలోని పోలినేని పాలెం గ్రామ వాస్తవ్యులు సోమినేని సింహాద్రి కుమార్తె లక్ష్మీరూప మరియు వెంకట రవితేజ ల వివాహం గురువారం కందుకూరు పట్టణం లోని ఎస్‌వీఎస్ ఫంక్షన్ హాల్ నందు జరిగినది. ఈ వివాహమునకు ఎమ్మెల్సీ తూమాటి మాదవరావు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.

చెన్నై స్టార్ హెల్త్ ఇన్సూరెన్స్‌లో

ఇంజనీరింగ్ విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు

విశాలాంధ్ర -కందుకూరు : చెన్నైలోని ప్రముఖ సంస్థ స్టార్ హెల్త్ ఇన్సూరెన్స్ ప్రైవేట్ లిమిటెడ్ నిర్వహించిన క్యాంపస్ రిక్రూట్‌మెంట్ డ్రైవ్‌లో ప్రకాశం ఇంజనీరింగ్ కళాశాల, కందుకూరు విద్యార్థులు తమ ప్రతిభను చాటారు. ఈ రిక్రూట్‌మెంట్ ప్రక్రియలో 30మంది విద్యార్థులు ఉద్యోగ అవకాశాలను సాధించి కళాశాలకు గౌరవం తీసుకువచ్చారు. మూడు దశల కఠినమైన ఎంపిక ప్రక్రియ అప్టిట్యూడ్ టెస్ట్, టెక్నికల్ ఇంటర్వ్యూ, మరియు హెచ్.ఆర్ రౌండ్ లలో విద్యార్థులు తమ సాంకేతిక విజ్ఞానం, కమ్యూనికేషన్ నైపుణ్యం, ఆత్మవిశ్వాసంతో ప్రతిభ చూపారు. ఎంపికైన వారికి సంవత్సరానికి 3 లక్షల ప్యాకేజ్ ప్రకటించగా, ఈ నియామకాన్ని సంస్థ హెచ్.ఆర్‌లు శబనేశ్ రుబేశ్ సమర్థవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ డా. కె. విజయ్ మాట్లాడుతూ "మా విద్యార్థులు ప్రతీ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ ముందుకు సాగుతున్నారు. ప్రిన్సిపాల్ డా. రవి కుమార్ మాట్లాడుతూ, "ఈ అద్భుత ఫలితానికి విద్యార్థుల కృషి, ఫ్యాకల్టీ మార్గదర్శకత్వం, ప్లేస్‌మెంట్ టీమ్ శ్రమ కారణం. ఇది విద్యార్థుల కెరీర్‌లో బలమైన ఆరంభం అవుతుంది" అన్నారు. ఈ విజయవంతమైన డ్రైవ్‌ను అకాడమిక్ ఇన్‌చార్జ్ మీరావలి డా. విక్రమ్, సహిత్య, సుమలత, మరియు భరద్వాజ్ సమన్వయం చేసి విజయవంతంగా నిర్వహించారు.

పార్టీ కష్ట కాలంలో పనిచేసిన కార్యకర్తలకు అండగా ఉంటాం:ఎమ్మెల్యే

విశాలాంధ్ర - దగదర్తి : తెలుగుదేశం పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు పార్టీ పట్ల నిబద్ధతతో, విశ్వాసంతో పనిచేసి పార్టీని నిలబెట్టిన ప్రతి ఒక్క కార్యకర్తను నా గుండెల్లో పెట్టుకుని చూసుకుంటానని కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి అన్నారు. గురువారం కావలి టీడీపీ కార్యాలయంలో ఎమ్మెల్యే ఆధ్వర్యంలో కావలి పట్టణ, క్లస్టర్, యూనిట్, బూత్, అనుబంధ కమిటీల ప్రమాణ స్వీకారం అత్యంత ఘనంగా జరిగింది. ముందుగా పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో కలిసి కేక్ కటింగ్ కార్యక్రమంలో పాల్గొని అభిమానులకు కేక్ తినిపించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అవకాశం వచ్చిన ప్రతి ఒక్కరు ప్రజల అభివృద్ధికి కృషి చేయాలని, పట్టణ నాయకులు ప్రజల సమస్యలను గుర్తించి పరిష్కార మార్గాలు చూపాలని ఎమ్మెల్యే సూచించారు. మెడికల్ కళాశాలలపై వైసీపీ చేస్తున్న రాద్ధాంతం అర్థరహితమన్నారు. ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారన్నారు. టిడిపి నాయకులు గట్టిగా తిప్పి కొట్టాలన్నారు. జగనన్న కాలనీ పేరుతో నిర్మించిన ఇళ్ళు చాలా దారుణంగా ఉన్నాయణీ, కాలితో తంతే పడిపోయేటట్టుగా ఉన్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

చింతారెడ్డిపాలెం జంక్షన్ వద్ద

అండర్ పాస్ ఏర్పాటుకు ఉత్తర్వులు జారీ

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు : నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి కృషితో జాతీయ రహదారి-16పైచింతారెడ్డిపాలెం జంక్షన్ వద్ద వెహికల్ అండర్ పాస్ వచ్చిందని తెలుగుదేశం పార్టీ నాయకులు కేతంరెడ్డి వినోద్ రెడ్డి అన్నారు. ఇందుకు సంబంధించి జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ కూడా నవంబర్ 11న ఉత్తర్వులు జారీ చేసిందని,ఎన్ హెచ్ ఏ ఐ ప్రాంతీయ కార్యాలయం అధికారులు టెండర్లు పిలవనున్నట్లు వెల్లడించిందని ఆయన స్పష్టం చేశారు. ఈ మేరకు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నో ఏళ్ల కల విపిఆర్ శ్రమతో నెరవేరిందని హర్షం వ్యక్తం చేశారు. మొత్తం ఆరు లైన్లుగా రహదారి ఉండనుందని చెప్పారు. వెహికల్ అండర్ పాస్ ఏర్పాటుతో స్థానిక ప్రజలకు ఇబ్బందులు తప్పుతాయనిల, రహదారి ప్రమాదాలు చోటు చేసుకోకుండా ఉంటుందని పేర్కొన్నారు. నిత్యం భయంతో బతికే ప్రజలకు ఇది ఎంతో ఉపశమనం కలిగిస్తుందని అన్నారు. ఈ ఏడాదిన్నర కాలంలో ఐదారుసార్లు కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ ను ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి కలిశారని, ప్రజల క్షేమం కోసం పాటుపడే ఇలాంటి వ్యక్తి మరొకరు ఉండరని అన్నారు. కేంద్ర ప్రభుత్వ సంస్థ అధికారిక ఉత్తర్వులు జారీ చేసిన నేపథ్యంలో త్వరలోనే టెండర్లు పూర్తయిపనులుప్రారంభమవుతాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడుకి, నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డికి స్థానిక ప్రజల తరఫున కేతంరెడ్డి వినోద్ రెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

ప్రజలే కాకాని సంపద

విశాలాంధ్ర- ముత్తుకూరు: మాజీ మంత్రి వైసిపి జిల్లా అధ్యక్షులు కాకాని గోవర్ధన్ రెడ్డి సంపాదించిన సంపద సర్వేపల్లి ప్రజలేనని వైసిపి రాష్ట్ర మహిళా విభాగంవర్కింగ్ ప్రెసిడెంట్ కాకాని పూజిత రెడ్డి తెలిపారు. శుక్రవారం కాకాని గోవర్ధన్ రెడ్డి పుట్టినరోజు పురస్కరించుకుని మండలంలోని నారికేల్లపల్లి పంచాయతీ నాయకులు కాటంరెడ్డి వసంత కుమార్ రెడ్డి, కాటంరెడ్డి విజయ భాస్కర్ రెడ్డి, హేమంత్ రెడ్డి, శివ దుర్గ గ్రీష్మితారెడ్డి లు నారికేల్లపల్లి తమ నివాసం వద్ద పంచాయతీ పరిధిలోని ప్రాథమిక పాఠశాలలో నీ విద్యార్థిని విద్యార్థులకు 185 మందికి స్కూల్ బ్యాగులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కాకాని పూజితమ్మ మాట్లాడుతూ నా తండ్రి, మాజీమంత్రి, వైసిపి జిల్లా అధ్యక్షులు కాకాని గోవర్ధన్ రెడ్డి వైసిపి పార్టీ ఆవిర్భవించినప్పటినుండి నేటి వరకు నిరంతరం ప్రజా సమస్యలపై ప్రజలతో కలిసి గ్రామాల్లో ఇంటింటికి పర్యటించి ప్రజల అభిమానాన్ని పొందారన్నారు. అందువల్లే ఆయనకు సర్వేపల్లి నియోజకవర్గంలో నేటికీ చెరగని ముద్ర ఏర్పడిందన్నారు. తన పుట్టినరోజును ఏనాడు తాను ఇంటి వద్ద చేసుకోలేదని, అయితే ఆయన సర్వేపల్లి ప్రజల గుండెల్లో నిలిచిపోవడంతో ప్రజలే ఆయనకు జన్మదిన వేడుకలను చేస్తున్నారని తెలిపారు. అమ్మకు ఎల్లప్పుడూ ఆయన చెబుతుండే వారిని నిరంతరం మనం ప్రజలకు సేవకులుగానే ఉండాలని తనకు గుర్తు చేస్తుంటాడని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ మెట్ట విష్ణువర్ధన్ రెడ్డి, నాయకులు ఈదురు శ్రీనివాసులురెడ్డి, ఆలపాకు సీనయ్య, చెంగారెడ్డి, దిలీప్ రెడ్డి, బ్రహ్మానందం, జానకిరామిరెడ్డి, ప్రతాప్, కృష్ణవేణి, మమత, విజయమ్మ, అల్లంపాటి గోపాల్, అగ్ని, జమీల్, మస్తానమ్మ, శివతదితరులు పాల్గొన్నారు

నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర - దగదర్తి : టిడిపి నాయకులు చేవూరు జగ్జీవన్ రావ్ చెల్లెలు ప్రియాంక వివాహ నలుగు కార్యక్రమం కావలి పట్టణం 12వ వార్డులోని వారి నివాసంలో జరిగింది. ఈ కార్యక్రమంలో కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి పాల్గొని నూతన వధువును ఆశీర్వదించారు. అలాగే కావలి రూరల్ మండలం గౌరవరం గ్రామానికి చెందిన కొండూరు వెంకటరమణారెడ్డి - వెంకట శేషమ్మ దంపతుల కుమారుడు శ్రీనాథ్ రెడ్డి వివాహం కొండ బిట్రగుంట శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి సన్నిధిలో గురువారం జరిగింది. ఈ కార్యక్రమంలో కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయ కులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

వాహనదారులు హెల్మెట్ ధరించాలి

విశాలాంధ్ర- ముత్తుకూరు: ద్విచక్ర వాహనంపై ప్రయాణించే ప్రతి ఒక్కరు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని కృష్ణపట్నం సర్కిల్ ఇన్స్పెక్టర్ రవి నాయక్, ముత్తుకూరు ఎస్సై ప్రసాద్ రెడ్డిలు ద్విచక్ర వాహనదారులకు గురువారం మండల కేంద్రంలోని బస్టాండ్ సెంటర్ నందు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సర్కిల్ ఇన్స్పెక్టర్ రవి నాయక్ మాట్లాడుతూ అతివేగం ప్రమాదకరమని, అలాగే బైకులకు ప్రజలకు ఇబ్బంది కలిగించే హారంలో పెట్టవద్దని, హెల్మెట్ తప్పనిసరిగా ధరించి ప్రయాణం చేయాలని సూచించారు, అలాగే కారులో వెళ్లేవారు తప్పనిసరిగా సీట్ బెల్ట్ పెట్టుకోవాలని అందువల్ల కొంతమేర ప్రమాదాల నివారించవచ్చని తెలిపారు. భద్రత ప్రమాణాలు పాటించడం వల్ల ప్రతి ఒక్కరు కుటుంబం ఆనందంగా ఉంటుందని, వాహనాలను నడిపేటప్పుడు తప్పనిసరిగా కుటుంబాలను ఒకసారి గుర్తు చేసుకోవాలని వారు సూచించారు .

మండల ఐ. టిడిపి అధ్యక్షులుగా సతీష్

విశాలాంధ్ర -ముత్తుకూరు: ముత్తుకూరు మండల తెలుగుదేశం పార్టీ ఐ.టిడిపి తెలుగుదేశం పార్టీ సాంకేతిక విభాగం మండల అధ్యక్షులుగా మండలంలోని బ్రహ్మదేవం పంచాయతీకి చెందిన సతీష్ నాయుడు నియమించినట్టు సర్వేపల్లి శాసనం సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి కార్యాలయం నుండి ప్రకటన వెలువడింది. ఈ సందర్భంగా సతీష్ నాయుడు మాట్లాడుతూ తాను తెలుగుదేశం పార్టీ అభివృద్ధి కోసం గత అసెంబ్లీ ఎన్నికల్లోను కృషి చేయడం జరిగిందన్నారు. పార్టీకి సాంకేతికపరంగా తాను ఇకనుండి సేవలందిస్తానని తనకు నాయకులు కార్యకర్తలు అందరూ సహాయ సహకారాలు అందించాలని కోరారు.